క్లుప్తంగా

అవయవ దానంపై అవగాహన సదస్సు


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వీసీ భారతి

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వీసీ భారతి మాట్లాడుతూ అవయవ దానంతో చనిపోయిన వ్యక్తికి పునర్జన్మ లభించినట్లేనని తెలిపారు. అవయవ దానం ప్రాముఖ్యతను సమాజానికి తెలయజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి సీతామహాలక్ష్మి, రిజిస్ట్రార్ రజిని, అధ్యాపకులు తులసి, స్వాతి, సుజాత, అనిత, శిరీష, సునిత, మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు.

టీటీడీకి ద్విచక్ర వాహనం వితరణ


ద్విచక్ర వాహనాన్ని అందజేస్తున్న దాతలు

తిరుమల: శ్రీవారికి సోమవారం బిగాస్ సంస్థ ప్రతినిధులు విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని వితరణ చేశారు. ఈ వాహనం ధర రూ.1.20 లక్షలు. ముందుగా ఆలయం వద్ద వాహనానికి పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తాళాలను డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌కు అందజేశారు. కార్యక్రమంలో తిరుమల డీఐ జానకిరామ్ రెడ్డి, తిరుపతికి చెందిన గాయత్రీ ఆటోమోటివ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయీస్ హమాలీల నిరసన

తిరుపతి అర్బన్ : తమకు న్యాయం చేయాలని కోరుతూ సివిల్ సప్లయీస్ హమాలీలు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వేతనాలు పెంచాలని కోరారు. యూనిఫాంతో పాటు స్టిచ్చింగ్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఖాతాల్లోకి పీఎఫ్ డబ్బులు జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్పందనలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, హమాలీల నేతలు అయ్యప్ప, చెంచయ్య, సురేష్, పాండు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సైన్స్ టీచర్లకు శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్ : ఐఐఎస్ఈఆర్, ఆర్ఏ స్‌సీ, ఐఎస్‌టీఏఫ్ సంయుక్తంగా తిరుపతి భారతీయ విద్యాభవన్ సహకారంతో 50 మంది ప్రభుత్వ సైన్స్ టీచర్లకు రెండు రోజుల శిక్షణ ఇస్తున్నట్టు జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమం మంగళవారం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యం పెంచడానికి, రసాయన శాస్త్ర సైన్స్ పాఠాల బోధనలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. శిక్షణ అనంతరం బోధనా పరికరాల కిట్, సర్టిఫికెట్లను అందజేస్తామని వెల్లడించారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్‌కు అభినందనలు


హీనా, స్వాతికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న వీసీ భారతి

తిరుపతి సిటీ : ఢిల్లీలో ఈ నెల 26న జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని సయ్యద్ హీనా, ఏపీ ఎన్ఎస్ఎస్ కాంటిజెంట్ లీడర్ డాక్టర్ స్వాతిని వీసీ భారతి సోమవారం అభినందించారు. వలంటీర్ హీనాకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. కాలేజ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా పూర్ణచంద్


న్యాయవాది పూర్ణచంద్

తిరుపతి లీగల్: భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా తిరుపతికి చెందిన న్యాయవాది చిటిపిరాళ్ల పూర్ణచంద్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.చంద్రప్ప ఉత్తర్వులు జారీ చేశారు. పూర్ణచంద్ న్యాయవాదిగా తిరుపతిలో 13 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆయన నియమాకంపై పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా మైలేరు పూజలు

నగరి: రజక సంఘం వారు ఏటా నిర్వహించే మైలేరు పూజలు వైభవంగా నిర్వహించారు. సోమవారం స్థానిక వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పొంగళ్ల కుండలతో పట్టణ పరిధిలో ఊరేగింపుగా వెళ్లిన వారు కుశస్థలి నది ఒడ్డున మైలేరు పూజలను నిర్వహించారు.

కులం కాదు.. అభివృద్ధిని చూడండి

- గత ప్రభుత్వాలు అభివృద్ధిని పట్టించుకోలేదు
- ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్‌రెడ్డి


మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి పుణ్యక్షేత్రంలో కులాలను కాకుండా అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని తిరుపతి డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం తిరుపతి జీవకోనలో మహిళలు, ఎంఆర్‌పల్లిలో సురేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మన ఊరి బిడ్డగా తిరుపతి రూపు రేఖలు మార్చాలన్న ఉద్దేశంతో రాజకీయ భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాత్రింబవళ్లు శ్రమించి పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వాలు ఓట్లు పడవన్న భయంతోనే తిరుపతి అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. తాను వాటిని ఆలోచించకుండా తిరుపతి నగరంలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి నగర ప్రజలతో పాటు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. హైదరాబాద్‌కు ట్యాంక్ బండ్ ఎలాగో తిరుపతికి వినాయకసాగర్ అలా అని చెప్పుకునేలా తీర్చిదిద్దామన్నారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని 22ఏను రద్దు చేయించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపామని వివరించారు. తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే శ్రీవారి భక్తులు సైతం ఆశ్చర్యపోయేలా తిరుపతిని పరిశుభ్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అందరితో శభాష్ అనిపించుకుంటామని తెలిపారు. కార్పొరేటర్లు ఆరణి సంధ్య, కోటేశ్వరమ్మ, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ మబ్బు నాదమునిరెడ్డి, నాయకులు దేవదానం, ప్రసాద్, రమణ, కోటి, మురళి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు




హీరోయిన్ నందితా శ్వేత, జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, సినీ యాక్టర్ కరాటే కళ్యాణి

తిరుమల: శ్రీవారిని పాండిచ్చేరి మంత్రి లక్ష్మినారాయణన్, తెలంగాణ ఎంపీ రంజిత్ రెడ్డి, సినీ నటి నందితా శ్వేత, ఎమ్మెల్యే అప్పలనాయుడు, జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, సినీ నటి కరాటే కళ్యాణి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్రంగా గాయాలు

పాకాల : మండలంలోని దామలచెరువులో సోమవారం ట్రాక్టర్ ఢీకొనడంతో వ్యక్తి గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు.. దామలచెరువులో మందుల దుకాణం నిర్వహిస్తున్న సురేష్ పెద్ద వంకకు ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ఢీకొంది. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని చికిత్స నిమిత్తం తిరుపతిలో ఓ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

11న బీసీల విజయభేరి సభ విజయవంతం చేయండి

ఏర్పేడు: శ్రీకాళహస్తిలోని శివం కల్యాణ మండపంలో ఈ నెల 11న నిర్వహించ తలపెట్టిన బీసీల విజయభేరి సభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్లతాంగళ్ బాలాజీ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని చెన్నంపల్లెలో ఆయన బీసీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. కార్యక్రమంలో మణిరెడ్డి, కృష్ణారెడ్డి, రత్నంరెడ్డి, దామోదరం రెడ్డి, మునికృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలు సమర్థవంతంగా పనిచేయాలి


కలెక్టర్‌తోపాటు జేసీతో వీఆర్వోల సంఘం నేతలు

తిరుపతి అర్బన్/చంద్రగిరి : వీఆర్వోలు సమర్థవంతంగా పనులు చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీషా తెలిపారు. వీఆర్వోల సంఘం నేతలు సోమవారం ఆ సంఘం తిరుపతి డివిజన్ అధ్యక్షుడు చెంగల్రాయల్ నేతృత్వంలో సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సత్కరించారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వీఆర్వోలకు అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. వాటిని జేసీ శుభం బన్సల్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అక్కడే ఉన్న జేసీ శుభం బన్సల్ స్పందిస్తు తప్పకుండా పరిశీలించిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం జిల్లా నేతలు ఆర్.నాగరాజు, ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులుంటే సవరించి రిజిస్ట్రేషన్ చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ జి.లక్ష్మీషా

తిరుపతి అర్బన్: నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా జగనన్న లేఅవుట్లలో ఇంటి పట్టాలు పొందిన వాటిలో తప్పులుంటే సవరించి రిజిస్ట్రేషన్ చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీషా పేర్కొన్నారు. విజయవాడ నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీసీఎల్ఏ సాయిప్రసాద్ సోమవారం ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ రిజిస్ట్రేషన్లకు చెందిన పలు అంశాలను జేసీ శుభం బన్సల్‌తో కలసి అధికారులకు వివరించారు. హెడ్ ఆఫీస్ నుంచి సవరణలైన వెంటనే వాటికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పెంచల కిషోర్, డీఎల్‌డీవో సుశీలాదేవి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూపి వైఎస్సార్ సీపీని ఆదరించండి


సంక్షేమ పథకాల జాబితాను గ్రామస్తులకు అందజేస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులను చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సోదరుని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి కోరారు. ఆయన సోమవారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డితో కలిసి వెంకట్రామాపురం అరుంధతీవాడ, కేకేపీపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం, పల్లె బాట చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందజేశారు. కరోనా, వరదల సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజల వెన్నంటి ఉండి ఆదుకున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్సార్ సీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు బీకిరెడ్డి, రాజేష్, గిరిధర్‌రెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, జానకిరామయ్య, జ్యోతి, మహేంద్రరెడ్డి, వెంకటేష్, కోటి యాదవ్, ప్రతాప్, యశ్వంత్, భాస్కర్ రాయల్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

తిరుపతి అర్బన్: ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలోని బీసీ హస్టల్స్‌లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన సౌకర్యాలు కల్పించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి భాస్కర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్ నుంచి సోమవారం మాట్లాడుతూ హాస్టల్స్‌లో భోజన వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్టల్స్ వసతులపై నిత్యం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ మేరకు సోమవారం రేణిగుంట బీసీ బాలుర వసతి గృహాన్ని ఏబీసీడబ్ల్యూఓ డీ.జ్యోత్స్నతో కలిసి తనిఖీ చేసినట్టు వెల్లడించారు. జిల్లాలోని హాస్టళ్లను పరిశీలించి వసతులు లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మొబైల్ బుక్‌కీపింగ్‌పై సమీక్ష

పాలసముద్రం: డ్వాక్రా సంఘ సభ్యురాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలను పొదుపు మహిళలు సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు మొబైల్ బుక్ కీపింగ్ సక్రమంగా నిర్వహించాలని ఐకేపీ ఏపీఎం ఫరీద్ మస్తాన్ తెలిపారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో సీసీ, సంఘమిత్ర, వీఓ, డ్వాక్రా సంఘ లీడర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా కంతుల ప్రకారం చెల్లిస్తే రూ.1.50 లక్షల రుణాలు ఇస్తామన్నారు. ముఖ్యంగా పొదుపు పెంచుకోవాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్‌ను వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. స్త్రీనిధి రికవరీలు పూర్తిగా వసూలు చేయాలన్నారు.



పీఎస్‌వో పుట్టినరోజు వేడుకల్లో కలెక్టర్

పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్(పీఎస్‌వో) ఎం.హరిబాబు నాయక్ పుట్టిన రోజును సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయనకు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ షా, జిల్లా ఉన్నతాధికారులు అందరూ హరిబాబు నాయక్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. – తిరుపతి అర్బన్

రూ.3.48 కోట్ల సిగరెట్లు సీజ్

తిరుపతి రూరల్: ట్యాక్స్‌లు చెల్లించకుండా అక్రమంగా రవాణా చేస్తున్న రూ.3.48 కోట్ల విలువైన సిగరెట్లను తిరుపతి సెంట్రల్ జీఎస్టీ అధికారులు సీజ్ చేశారు. వాహనంతో సహా పాట్నాకు చెందిన గోల్డ్‌స్టెప్ సిగరెట్ కంపెనీ డైరెక్టర్ బీరేంద్రకుమార్ సింగ్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. సోమవారం తిరుపతిలోని సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాయింట్ కమిషనర్ హరిహరణ్, అసిస్టెంట్ కమిషనర్ జగన్నాథప్రసాద్ వివరాలు వెల్లడించారు. పాట్నా నుంచి మైసూర్‌కు అక్రమంగా సిగరెట్లను తరలిస్తున్నారనే సమాచారంతో ఈనెల 1న అనంతపురం హైవేపై దాడులు చేశామన్నారు. లారీలో దాదాపు రూ.3.48 కోట్ల విలువ కలిగిన గోల్డ్‌స్టెప్, ప్యారీస్ బ్రాండ్‌లు కలిగిన సిగరెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటికి సంబంధించిన ట్యాక్స్ చెల్లింపు పత్రాలు లేకపోవడంతో లారీని సీజ్ చేశామన్నారు. లారీలో 56.10 లక్షల సిగరెట్లు



ఉన్నాయన్నారు. పూర్తి స్థాయిలో విచారించిన నేపథ్యంలో గోల్డ్‌స్టెప్ సిగరెట్ కంపెనీ డైరెక్టర్ బీరేంద్రకుమార్‌సింగ్‌ను సోమవారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఏడాదిలో రూ.43.46 కోట్ల అపరాధ రుసుం

తిరుపతి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ పరిధిలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు పన్నులు చెల్లించని వారిపై రూ.43.46 కోట్ల అపరాధ రుసుం విధించినట్లు జాయింట్ కమిషనర్ హరిహరన్, ఏసీ జగన్నాథప్రసాద్ తెలిపారు. ఇందులో ఇప్పటికే రూ.35.99 కోట్లను వసూలు చేశామన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తే కఠిన చర్యలు


రోడ్డుపై ఉన్న ప్లాస్టిక్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ అదితి సింగ్

తిరుపతి తుడా: నిషేధిత ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ హెచ్చరించారు. ఆమె సోమవారం తెల్లవారుజామున నగరంలో సుడిగాలి పర్యటించి పారిశుద్ధ్యం అమలు, చెత్త సేకరణ, తరలింపుపై తనిఖీ చేశారు. రోడ్లపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కనిపించడంపై ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయించే వారిపై దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా విక్రయిస్తున్నట్టు తెలిస్తే భారీ జరిమానా విధించడంతోపాటు దుకాణాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డిని ఆదేశించారు. క్లీన్ తిరుపతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. ఇంటి వద్దకు వచ్చే కార్మికులకు మాత్రమే చెత్తను అందజేయాలని, ఎక్కడపడితే అక్కడ చెత్తవేయరాదని సూచించారు. లక్ష్మీపురం సర్కిల్‌లో బార్ వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గ్లాసులు విక్రయిస్తుండడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. యజమానికి రూ.5 వేల జరిమానా విధించారు. అదేవిధంగా రేణిగుంట రోడ్డులో రెండు దుకాణాల ముందు చెత్త ఉండడంతో రూ.రెండు వేల చొప్పున జరిమానా విధించారు.

రుయాలో కార్డియో థొరాసిక్ సేవలు


డాక్టర్ కళ్యాణి రమను సత్కరిస్తున్న అధికారులు

తిరుపతి తుడా: రుయాలో కార్డియో థొరాసిక్ వైద్య సేవలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రముఖ గుండె వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కళ్యాణి రమ సోమవారం కార్డియో థొరాసిక్ విభాగాధిపతిగా నియమితులయ్యారు. ఆమె విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కళ్యాణిరమ అనంతరం రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు, ఏఆర్ఎంవో డాక్టర్ హరికృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. సూపరింటెండెంట్ రవిప్రభు మాట్లాడుతూ రుయాలో కొన్నేళ్లుగా కార్డియో థొరాసిక్ సేవలు నిర్వహించలేదన్నారు. దీంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా విభాగాధిపతిని నియమించినట్టు తెలిపారు. ఇకపై రుయాలో ప్రతి బుధ, శనివారాల్లో ఓపీ నెంబర్ 20లో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అడ్మినిస్ట్రేటర్ ఉమామహేశ్వరరావు, చిరంజీవి, షాహీద తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు స్వాగతం పలికారు.

14న పిల్లలకు ఉచితంగా అక్షరాభ్యాసం


ఉచిత అక్షరాభ్యాస కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా సంఘం, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం సంయుక్తంగా వసంత పంచమిని పురస్కరించుకుని ఈ నెల 14న రాముల వారి దక్షిణ మాడ వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక కేంద్రంలో పిల్లలకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు చిత్రపు హనుమంతరావు, సీఆర్‌కే శేషగిరిరావు తెలిపారు. ఆయన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం 8.30 గంటలకు గణపతి పూజ, సరస్వతి హోమం చేపట్టి అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తామని తెలిపారు. అలాగే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బాసరలో సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పించే కంకణాలు అందజేస్తామన్నారు. ఇందులో పాల్గొన దలచిన వారు ఈ నెల 13వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9985532447, 6301192026, 9440271154లో సంప్రదించాలని తెలియజేశారు. పద్మావతి, సుబ్బారావు, రామకృష్ణ, కామేశ్వరరావు, వెంకటాచలపతి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ఎంపిక


రాళ్ల శ్రీనివాసులుకు నియామక పత్రం అందజేస్తున్న నాగరాజ గౌడ్

తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి నగర యువజన విభాగం నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ గౌడ్ తెలిపారు. ఆయన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో బీసీ యువజన విభాగం నూతన కమిటీని ప్రకటించారు. తిరుపతి నగర యువజన విభాగం అధ్యక్షుడిగా రాళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా అలగాని మహేష్‌ను నియమించినట్లు తెలిపారు. యువజన విభాగం నగర అధ్యక్షుడు రాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జిల్లా అధ్యక్షుడు నాగరాజ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచారి, రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వాసుకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మదు మార్గాచారి, మహేష్ పాల్గొన్నారు.

ఎన్‌బీకే నెల్లూరు బాదం ఖీర్ సెంటర్ ప్రారంభం


ఎన్‌బీకే బాదం ఖీర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మేయర్

తిరుపతి కల్చరల్: రామచంద్ర పుష్కరిణికి ఎదురుగా ఏర్పాటు చేసిన ఎన్‌బీకే నెల్లూరు బాదం ఖీర్ సెంటర్‌ను సోమవారం మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సెంటర్ ప్రతినిధులు మురళీధర్, పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సుమారు 65 ఏళ్ల చరిత్ర కలిగి నెల్లూరులో ప్రత్యేకతతో ప్రజాదరణ పొందుతున్న ఎన్‌బీకే బాదం ఖీర్‌ను తిరుపతి ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. తమ సెంటర్‌లో స్పెషల్ రుచికరమైన బాదం ఖీర్, స్పెషల్ మజ్జిగ సరసమైన ధరల్లో లభిస్తామని పేర్కొన్నారు.

In The Court of the Principal Senior Civil Judge : Nellore
O.S.No.93/2023

VEGURU MOHAN REDDY - Plaintiff

Vs

1. AMANCHARLA HANUMANTHA RAO and 5 Others - Defendants

To, **NOTICE**

D1. AMANCHARLA HANUMANTHA RAO
S/o late Rama Rao, Resident of Vasundara Nagar, Tiruchanur, Tirupathi, Chittoor District.

పైనెంబరున, వాది పేరిట తే 16-04-1993దిన 1వ ప్రతివాది వ్రాసి ఇచ్చిన స్వాధీన విక్రయ అగ్రిమెంటు ప్రకారం దావాలో చూపబడిన షెడ్యూలులోని, 'బి', 'సి' మరియు 'డి' ఆస్తులను రిజిష్టరు చేయమని మరియు ఇతర పరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై మరియు ఇతర ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే.29-02-2024దీ కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

N. శ్రీనివాసులు రెడ్డి, B.Sc, B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the Principal Senior Civil Judge : Nellore
I.A.No.603/2023
O.S.No.93/2023

VEGURU MOHAN REDDY - Petitioner / Plaintiff

Vs

1. AMANCHARLA HANUMANTHA RAO and 5 Others - Respondents / Defendants

To, **NOTICE**

R1. AMANCHARLA HANUMANTHA RAO
S/o late Rama Rao, Resident of Vasundara Nagar, Tiruchanur, Tirupathi, Chittoor District.

పైనెంబరున పిటీషనరు / వాది తన స్వాధీన హక్కు మరియు అనుభవములో ఉన్న పిటిషన్ షెడ్యూలులో చూపబడిన 'బి' మరియు 'సి' ఆస్తిలోనికి 3,4,5 మరియు 6 రెస్పాండెంట్లు మరియు వారి మనుష్యులు మరియు ఏజెంట్లు ప్రవేశించకుండా తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై మరియు ఇతర రెస్పాండెంట్లు పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే.29-02-2024దీ కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

N. శ్రీనివాసులు రెడ్డి, B.Sc, B.L.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

క్లుప్తంగా

అవయవ దానంపై అవగాహన సదస్సు


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వీసీ భారతి

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వీసీ భారతి మాట్లాడుతూ అవయవ దానంతో చనిపోయిన వ్యక్తికి పునర్జన్మ లభించినట్లేనని తెలిపారు. అవయవ దానం ప్రాముఖ్యతను సమాజానికి తెలయజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి సీతామహాలక్ష్మి, రిజిస్ట్రార్ రజిని, అధ్యాపకులు తులసి, స్వాతి, సుజాత, అనిత, శిరీష, సునిత, మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు.

టీటీడీకి ద్విచక్ర వాహనం వితరణ


ద్విచక్ర వాహనాన్ని అందజేస్తున్న దాతలు

తిరుమల: శ్రీవారికి సోమవారం బిగాస్ సంస్థ ప్రతినిధులు విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని వితరణ చేశారు. ఈ వాహనం ధర రూ.1.20 లక్షలు. ముందుగా అలయం వద్ద వాహనానికి పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తాళాలను డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌కు అందజేశారు. కార్యక్రమంలో తిరుమల డీఐ జానకిరామ్ రెడ్డి, తిరుపతికి చెందిన గాయత్రీ ఆటోమోటివ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయీస్ హమాలీల నిరసన

తిరుపతి అర్బన్: తమకు న్యాయం చేయాలని కోరుతూ సివిల్ సప్లయీస్ హమాలీలు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వేతనాలు పెంచాలని కోరారు. యూనిఫాంతో పాటు స్టిచ్చింగ్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఖాతాల్లోకి పీఎఫ్ డబ్బులు జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్పందనలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, హమాలీల నేతలు అయ్యప్ప, చెంచయ్య, సురేష్, పాండు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సైన్స్ టీచర్లకు శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్: ఐఐఎస్ఈఆర్, ఆర్‌పిఎస్‌సీ, ఐఎస్‌టీఎఫ్ సంయుక్తంగా తిరుపతి భారతీయ విద్యాభవన్ సహకారంతో 50 మంది ప్రభుత్వ సైన్స్ టీచర్లకు రెండు రోజుల శిక్షణ ఇస్తున్నట్టు జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమం మంగళవారం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యం పెంచడానికి, రసాయన శాస్త్ర సైన్స్ పాఠాల బోధనలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. శిక్షణ అనంతరం బోధనా పరికరాల కిట్, సర్టిఫికెట్లను అందజేస్తామని వెల్లడించారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్‌కు అభినందనలు


హీనా, స్వాతికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న వీసీ భారతి

తిరుపతి సిటీ: ఢిల్లీలో ఈ నెల 26న జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని సయ్యద్ హీనా, ఏపీ ఎన్ఎస్ఎస్ కాంటిజెంట్ లీడర్ డాక్టర్ స్వాతిని వీసీ భారతి సోమవారం అభినందించారు. వలంటీర్ హీనాకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. కాలేజ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా పూర్ణచంద్


న్యాయవాది పూర్ణచంద్


తిరుపతి లీగల్: భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా తిరుపతికి చెందిన న్యాయవాది చిటిపిరాళ్ల పూర్ణచంద్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.చంద్రప్ప ఉత్తర్వులు జారీ చేశారు. పూర్ణచంద్ న్యాయవాదిగా తిరుపతిలో 13 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆయన నియమాకంపై పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా మైలేరు పూజలు

నగరి: రజక సంఘం వారు ఏటా నిర్వహించే మైలేరు పూజలు వైభవంగా నిర్వహించారు. సోమవారం స్థానిక వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పొంగళ్ల కుండలతో పట్టణ పరిధిలో ఊరేగింపుగా వెళ్లిన వారు కుశస్థలి నది ఒడ్డున మైలేరు పూజలను నిర్వహించారు.

సంక్షేమ పథకాలతో సౌభాగ్యం


కుప్పంబాదూరు గ్రామ సచివాలయం


కుప్పంబాదూరు గ్రామం

రామచంద్రాపురం: గత ప్రభుత్వాలు అరకొర సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో వారి జీవన స్థితిగతులు అంతగా మెరుగు పడలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్త పాదయాత్రలో అనేక వర్గాల ప్రజల నుంచి వినతులు తీసుకుని వారి సమస్యలను అధ్యయనం చేసిన తరువాత 33 సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా తలదాచుకోవడానికి గూడు లేక అవస్థలు పడ్డ జనం కోసం ఉచితంగా స్థలాలు కేటాయించి గ్రామాలనే ఏర్పాటు చేశారు. గంపెడు ఆశలు ఉన్నా నిస్సహాయ స్థితిలో మునిగిన పేదింటి బిడ్డల చదువుల కోసం దేశంలోనే ఎక్కడా లేనివిధంగా నాడు–నేడు పథకంతో పాఠశాలల రూపు రేఖలే మార్చి కార్పొరేట్ బడుల్లో చదవాలన్నా వారి ఆశయాలను నెరవేర్చారు.

ఆరోగ్యానికి పెద్ద పీట

ఒకనాడు గ్రామంలో సుస్తీ చేస్తే ప్రాణాలు హరీమనే పరిస్థితి. దీన్ని దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ఇంటి ముంగిటే హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు అనూహ్యంగా పెరిగి ఇంటింటా సౌభాగ్యం విలసిల్లుతోంది. కుప్పంబాదూరు పంచాయతీలో 846 కుటుంబాలు ఉన్నాయి. వీరికి జగనన్న ప్రభుత్వం వచ్చాక రూ.17,88,35,770 గతంలో ఎన్నడూ లేనివిధంగా లబ్ధి చేకూరింది. అమ్మ ఒడి పథకంలో భాగంగా 266 మంది లబ్ధిదారులకు రూ.1,18,04,887 అందింది. 187 మందికి జగనన్న విద్యాదీవెన రూ.63,71,953, 154 మందికి జగనన్న వసతి దీవెన రూ.28,32,853, వైఎస్ఆర్ రైతు భరోసాలో 318 మంది లబ్ధిదారులకు రూ.1,70,31,000, వైఎస్ఆర్ సున్నావడ్డీ పంటరుణాలు 111 మందికి రూ.3,22,780, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ 97 మందికి రూ.7,94,915, వైఎస్ఆర్ పెన్షన్ కానుక 483 మందికి రూ.4,72,38,500, వైఎస్ఆర్ చేయూతలో 124 మందికి రూ. 54,00,000, వైఎస్ఆర్ ఆసరాలో 542 మందికి రూ.2,64,63,424, వైఎస్ఆర్ సున్నావడ్డీ స్వయం సహాయక సంఘాలకు 630 మందికి రూ. 35,38,520, వైఎస్ఆర్ కాపునేస్తంలో 36 మందికి రూ.14,55,000, వైఎస్ఆర్ ఈబీసీ నేస్తంలో 57 మందికి రూ.1,590,000, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీకి 147 మందికి రూ. 50,98,189, వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరాలో 85 మందికి రూ. 5,96,350, హౌసింగ్‌లో 51 మందికి రూ. 68,43,042, వైఎస్ఆర్ బీమాలో ఆరుగురికి రూ.7,95,000, వైఎస్ఆర్ వాహనమిత్రలో 16 మందికి రూ.4,10,000, జగనన్న చేదోడులో 16 మందికి రూ.5,00,000, వైట్‌కార్డు హోల్డర్లకు ప్రత్యేక కోవిడ్ సహాయంలో 671 మందికి రూ.6,71,000, జగనన్న తోడు(వడ్డీ)లో 88 మందికి రూ. 54,524, ఇంటిస్థలాలు (భూ సేకరణ, భూమి అభివృద్ధికి చెల్లించిన పరిహారం)లో 60 మందికి రూ.14,76,00,000, జగనన్న విద్యాకానుకలో 174 మందికి రూ.12,35,748, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీకి 27 మందికి 3,56,994, జగనన్న తోడు (రుణాలు)లో 96 మందికి 17,87,424, జగనన్న గోరుముద్దలో 171 మందికి 16,94,097, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణలో 179 మందికి 33,52,670, ఇంటింటికి రేషన్‌లో 725 మంది 1,58,36,900 లబ్ధి పొందారు.

అభివృద్ధిని చూసి మోహిత్‌రెడ్డిని ఆదరించండి


సంక్షేమ పథకాల జాబితాను గ్రామస్తులకు అందజేస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులను చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సోదరుని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డితో కలిసి వెంకట్రామాపురం అరుంధతీవాడ, కేకేపీపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం, పల్లెబాట చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందజేశారు. కరోనా, వరదల సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజల వెన్నంటి ఉండి ఆదుకున్నా రని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు బీకిరెడ్డి, రాజేష్, గిరిధర్‌రెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, జానకిరామయ్య, జ్యోతి, మహేంద్రరెడ్డి, వెంకటేష్, కోటి యాదవ్, ప్రతాప్, యశ్వంత్, భాస్కర్ రాయల్ పాల్గొన్నారు.

అధికారుల బాధ్యతలు స్వీకరణ


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

రామచంద్రాపురం: మండల తహసీల్దార్‌గా ఉషా రాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె అనంతపురం జిల్లా గార్లెదిన్న నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న చిన్న వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమెకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డిప్యూటీ తహసీల్దార్ పునీతారాణి, మండల సర్వేయర్ హేమ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమ్మ, సిబ్బంది లక్ష్మీనారాయణ, సతీష్, ప్రసాద్, రమాదేవి పాల్గొన్నారు.

పాకాలలో తహసీల్దార్..


వాణిశ్రీ

పాకాల: తహసీల్దార్ ఎస్.వాణిశ్రీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆమెకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. టీడీ పరదేశి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్ తహసీల్దార్..

తిరుపతి రూరల్: మండల తహసీల్దార్‌గా మహబూబ్‌చాంద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె అన్నమయ్య జిల్లా మదనపల్లి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆమెను రెవెన్యూ ఉద్యోగులు అభినందించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికలకు పూర్తి స్థాయిలో సమాయత్తం కావాలని, పోలింగ్ బూత్‌ల వద్ద వందశాతం మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

చంద్రగిరిలో..



ఎంపీడీవో వీవీ సూర్యసాయి, తహసీల్దార్ మారుతి

చంద్రగిరి: మండల తహసీల్దార్ మారుతి, ఎంపీడీవో వి.వి.సూర్యసాయి సోమవారం బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్ అనంతపురం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎంపీడీవో చిల్లకూరు నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. వారికి ఆయా కార్యాలయాల సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఎంపీడీవోకు సత్కారం


ఎంపీడీవోని శాలువాతో సత్కరిస్తున్న జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి

పాకాల: స్థానిక ఎంపీడీవో ఎం.నాగేంద్రబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలో నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో పనిచేస్తూ బదిలీపై పాకాలకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయనను జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఏవో కరుణాకర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రుయాలో కార్డియో థొరాసిక్ సేవలు


డాక్టర్ కళ్యాణిరమను సత్కరిస్తున్న అధికారులు

తిరుపతి తుడా: రుయాలో కార్డియో థొరాసిక్ వైద్య సేవలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రముఖ గుండె వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కళ్యాణి రమ సోమవారం కార్డియో థొరాసిక్ విభాగాధిపతిగా నియమితులయ్యారు. ఆమె విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కళ్యాణిరమ అనంతరం రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు, ఏఆర్ఎంవో డాక్టర్ హరికృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. సూపరింటెండెంట్ రవిప్రభు మాట్లాడుతూ రుయాలో కొన్నేళ్లుగా కార్డియో థొరాసిక్ సేవలు నిర్వహించలేదన్నారు. దీంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా విభాగాధిపతిని నియమించినట్టు తెలిపారు. ఇకపై రుయాలో ప్రతి బుధ, శనివారాల్లో ఓపీ నెంబర్ 20లో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అడ్మినిస్ట్రేటర్ ఉమామహేశ్వరరావు, చిరంజీవి, షాహీద తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు స్వాగతం పలికారు.

తప్పులుంటే సవరించి రిజిస్ట్రేషన్ చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి.లక్ష్మీషా

తిరుపతి అర్బన్: నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా జగనన్న లేఅవుట్లలో ఇంటిపట్టాలు పొందిన వాటిలో తప్పులుంటే సవరించి రిజిస్ట్రేషన్ చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీషా పేర్కొన్నారు. విజయవాడ నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీసీఎల్ఏ సాయిప్రసాద్ సోమవారం ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ రిజిస్ట్రేషన్లకు చెందిన పలు అంశాలను జేసీ శుభం బన్సల్‌తో కలసి అధికారులకు వివరించారు. హెడ్ ఆఫీస్ నుంచి సవరణలైన వెంటనే వాటికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పెంచల కిషోర్, డీఎల్‌డీవో సుశీలాదేవి పాల్గొన్నారు.

14న పిల్లలకు ఉచితంగా అక్షరాభ్యాసం


ఉచిత అక్షరాభ్యాస కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా సంఘం, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం సంయుక్తంగా వసంత పంచమిని పురస్కరించుకుని ఈ నెల 14న రాముల వారి దక్షిణ మాడ వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక కేంద్రంలో పిల్లలకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు చిత్రపు హనుమంతరావు, సీఆర్‌కే శేషగిరిరావు తెలిపారు. ఆయన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం 8.30 గంటలకు గణపతి పూజ, సరస్వతి హోమం చేపట్టి అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తామని తెలిపారు. అలాగే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బాసరలో సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పించే కంకణాలు అందజేస్తామన్నారు. ఇందులో పాల్గొన దలచిన వారు ఈ నెల 13వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9985532447, 6301192026, 9440271154లో సంప్రదించాలని తెలియజేశారు. పద్మావతి, సుబ్బారావు, రామకృష్ణ, కామేశ్వరరావు, వెంకటాచలపతి పాల్గొన్నారు.

11న బీసీల విజయభేరి సభ విజయవంతం చేయండి


మాట్లాడుతున్న వడ్లతాంగళ్ బాలాజీరెడ్డి

ఏర్పేడు: శ్రీకాళహస్తిలోని శివం కల్యాణ మండపంలో ఈ నెల 11న నిర్వహించ తలపెట్టిన బీసీల విజయభేరి సభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్లతాంగళ్ బాలాజీ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని చెన్నంపల్లెలో ఆయన బీసీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. కార్యక్రమంలో మణిరెడ్డి, కృష్ణారెడ్డి, రత్నంరెడ్డి, దామోదరం రెడ్డి, మునికృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ఎంపిక


రాళ్ల శ్రీనివాసులుకు నియామక పత్రం అందజేస్తున్న నాగరాజ గౌడ్

తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి నగర యువజన విభాగం నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ గౌడ్ తెలిపారు. ఆయన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో బీసీ యువజన విభాగం నూతన కమిటీని ప్రకటించారు. తిరుపతి నగర యువజన విభాగం అధ్యక్షుడిగా రాళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా అలగాని మహేష్‌ను నియమించినట్లు తెలిపారు. యువజన విభాగం నగర అధ్యక్షుడు రాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జిల్లా అధ్యక్షుడు నాగరాజ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచారి, రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వాసుకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మదు మార్గాచారి, మహేష్ పాల్గొన్నారు.

అరుణగిరిపై ప్రత్యేక పూజలు


విశేష అలంకరణలో స్వామివారు

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్ఎన్‌కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునే సుప్రభాత సేవలో స్వామివారిని మేల్కొలిపి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలు, పంచామృతం, విబూదితో అభిషేకించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భక్తి ప్రపత్తులతో విశేష పూజలు చేశారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్రంగా గాయాలు

పాకాల : మండలంలోని దామలచెరువులో సోమవారం ట్రాక్టర్ ఢీకొనడంతో వ్యక్తి గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు.. దామలచెరువులో మందుల దుకాణం నిర్వహిస్తున్న సురేష్ పెద్ద వంకకు ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ఢీకొంది. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని చికిత్స నిమిత్తం తిరుపతిలో ఓ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

రూ.3.48 కోట్ల సిగరెట్లు సీజ్





సెంట్రల్ జీఎస్టీ అధికారులు సీజ్ చేసిన సిగరెట్ల లారీ సీజ్ చేసిన ప్యారీస్, గోల్డ్‌స్టెప్ సిగరెట్లు

తిరుపతి రూరల్: ట్యాక్స్‌లు చెల్లించకుండా అక్రమంగా రవాణా చేస్తున్న రూ.3.48 కోట్ల విలువైన సిగరెట్లను తిరుపతి సెంట్రల్ జీఎస్టీ అధికారులు సీజ్ చేశారు. వాహనంతో సహా పాట్నాకు చెందిన గోల్డ్‌స్టెప్ సిగరెట్ కంపెనీ డైరెక్టర్ బీరేంద్రకుమార్ సింగ్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. సోమవారం తిరుపతిలోని సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాయింట్ కమిషనర్ హరిహరణ్, అసిస్టెంట్ కమిషనర్ జగన్నాథప్రసాద్ ఆ వివరాలు వెల్లడించారు. పాట్నా నుంచి మైసూర్‌కు అక్రమంగా సిగరెట్లను తరలిస్తున్నారనే సమాచారంతో ఈనెల 1వ తేదీన అనంతపురం హైవేపై దాడులు నిర్వహించామన్నారు. ఆర్‌జే 11 జీబీ 9702 నంబర్ కలిగిన లారీలో దాదాపు రూ.3.48 కోట్ల విలువ కలిగిన గోల్డ్‌స్టెప్, ప్యారీస్ బ్రాండ్‌లు కలిగిన సిగరెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటికి సంబంధించిన ట్యాక్స్ చెల్లింపు పత్రాలు లేకపోవడంతో లారీని సీజ్ చేశామన్నారు. లారీలో 56.10 లక్షల సిగరెట్లు ఉన్నాయన్నారు. పూర్తి స్థాయిలో విచారించిన నేపథ్యంలో గోల్డ్‌స్టెప్ సిగరెట్ కంపెనీ డైరెక్టర్ బీరేంద్రకుమార్‌సింగ్‌ను సోమవారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఏడాదిలో రూ.43.46 కోట్ల అపరాధ రుసుం

తిరుపతి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ పరిధిలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు పన్నులు చెల్లించని వారిపై రూ.43.46 కోట్ల అపరాధ రుసుం విధించినట్లు జాయింట్ కమిషనర్ హరిహరన్, ఏసీ జగన్నాథప్రసాద్ తెలిపారు. ఇందులో ఇప్పటికే రూ.35.99 కోట్లను వసూలు చేశామన్నారు.

వీఆర్వోలు సమర్థవంతంగా పనిచేయాలి


కలెక్టర్‌తోపాటు జేసీతో వీఆర్వోల సంఘం నేతలు

తిరుపతి అర్బన్/చంద్రగిరి : వీఆర్వోలు సమర్థవంతంగా పనులు చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీషా తెలిపారు. వీఆర్వోల సంఘం నేతలు సోమవారం ఆ సంఘం తిరుపతి డివిజన్ అధ్యక్షుడు చెంగల్రాయల్ నేతృత్వంలో సోమవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సత్కరించారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వీఆర్వోలకు అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. వాటిని జేసీ శుభం బన్సల్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అక్కడే ఉన్న జేసీ శుభం బన్సల్ స్పందిస్తు తప్పకుండా పరిశీలించిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం జిల్లా నేతలు ఆర్.నాగరాజు, ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.